17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 14 జూన్ 2024 | పేజీలు 8

# టీటీడీతోనే ప్రక్షాళన ప్రారంభిస్తాం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీతోనే ప్రక్షాళన ప్రారంభిస్తామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం సీఎం హోదాలో విచ్చేసిన చంద్రబాబు గాయత్రి నిలయం అతిథి గృహంలో సీఎం చంద్రబాబు నాయుడు మీడియా సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ ఏపీలో ప్రజాపాలన ప్రారంబమైందన్నారు. గత ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలు నిద్రలేని రాత్రులు గడిపారన్నారు. ఏపీలో ఇప్పటివరకు 95శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించడం జరగలేదన్నారు. ఏపీ ప్రజలు ఇచ్చిన తీర్పు చారిత్రక తీర్పు అన్నారు. ఏపీకి జరిగిన నష్టంతో 30ఏళ్లు వెనకబడ్డామన్నారు. ప్రజలందరూ ఓట్లేశామని కాకుండా ప్రభుత్వంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఏపీని అభివృద్ధి చేసి తాను ప్రజల రుణం తీర్చుకుంటానని చెప్పారు. తెలుగు వారి జీవనాడి పోలవరాన్ని వైసీపీ నాయకులు గోదావరిలో కలిపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతిని పునర్నిర్మిస్తామని తెలిపారు. 2047లో భారతదేశం ప్రపంచంలోనే నెం.1 అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచం మొత్తం స్వీకరించే ఏకైక జాతి భారతజాతి అని చెప్పారు. తాను చిన్నతనంలో తిరుమలకు మంగాపురం నుండి కాలినడకన వచ్చేవాడిననీ, శ్రీవారి దయతో ఇప్పుడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే స్థాయికి వచ్చానని అన్నారు. అలిపిరి క్లైమోర్ బాంబు దాడి ఘటనలో శ్రీవారు తనకు ప్రాణం బిక్ష పెట్టాడని గుర్తుచేసుకున్నారు. తాను ప్రజా సేవ చేయాలని శ్రీవారు గుర్తించి ప్రాణభిక్ష పెట్టాడని చెప్పారు. తాను ప్రతిరోజూ శ్రీవారిని పూజిస్తాననీ, శ్రీవారిని పేదరికం లేని సమాజం కావాలని కోరుకుంటానని తెలియజేశారు. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తొలగిపోవాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. లక్ష కోట్లు ఆస్తి ఉన్న ఈ రాష్ట్రంలో రూ.100 కూలీ లేనివారు కూడా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక అసమానతలు పోగొట్టాలంటే ప్రభుత్వం ఒక్కటే పరిష్కారం అన్నారు. ఆర్థిక అసమానతలు పొగొట్టేందుకు తానే రౌండో తరం సంస్కరణలు తీసుకొచ్చానని చెప్పారు. తన కుటుంబం తనపై ఆధారపడకుండా ఉండేందుకు 35ఏళ్ల ముందే చిన్న వ్యాపారాన్ని ఇచ్చానని చెప్పారు. ఇప్పుడు తన కుటుంబానికి ఏమీ ఇవ్వాల్సిన అవసరం లేదనీ, గెలిపించిన ప్రజలకు తాను గౌరవం ఇవ్వాలని అన్నారు. తాను అందరివాడిని, ఐదు కోట్ల మంది ఆంధ్రుల మినిషినని చెప్పారు. భారతదేశంలోని కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శమన్నారు. శ్రీవారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా మిగతా 2లో

# ప్రయివేటు కాలేజీలు, కాన్వెంట్‌లల్లో ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు









కాన్వెంట్‌లలో యూనిఫామ్స్, నోట్ పుస్తకాలు విక్రయాలు

కలెక్టర్ గారు స్పందించి ప్రైవేట్ కాలేజీలపై చర్యలు తీసుకోండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రైవేట్ కాన్వెంట్, కాలేజీలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేసి పేద విద్యార్థుల తల్లిదండ్రుల కడుపులు కొడుతున్నారు. తమ పిల్లలు చదువు కోసం తల్లిదండ్రులు ఎంతైన ఖర్చు చేస్తారన్న బలహీనత ను ప్రైవేట్ పాఠశాలల యజమానులు ఆసరాగా తీసుకుంటున్నారు. ఫీజులు ఎంత పెంచినా అడిగేవారుండరని ఇష్టారీతిగా పెంచుతున్నారు. పాఠశాలలో టెక్నో, ఈ బ్యాచ్, ఐపీఎల్, ఎంబ్యాచ్ అనే బ్యాచ్‌లతో విద్యార్థుల తల్లిదండ్రులకు గారడీ చూపిస్తూ ఆకట్టుకుంటున్నారు. తమ పాఠశాలలో మెరుగైన వసతులు ఉన్నాయని, రంగు రంగుల కరపత్రాలు ముద్రించి ప్రచారం చేస్తున్నారు. ప్రతీ ప్రైవేట్ పాఠశాలలో 30 నుంచి 40శాతం ఫీజులు పెంచుతున్నారు. దీనికి తోడు విద్యార్థుల యూనిఫామ్స్, పుస్తకాలు అయా పాఠశాలలకు అనుబంధంగా కొన్ని షాపుల యజ మానులతో బేరం కుదుర్చుకుంటున్నారు. తమ పాఠశాలలకు సంబంధించిన పుస్తకాలు ఎక్కడా లభించవని, తాము చూపించిన దుకాణంలోనే దొరుకుతాయని విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

మొత్తంగా ప్రైవేట్ పాఠశాలలు యజమానులు ఫీజులపేరుతో దోపిడీ చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. పాఠశాలలు జూన్ 13 నుంచి పున ప్రారంభించినా విద్యార్థుల చేరికలు మాత్రం మే చివరి నుంచే ప్రారంభించారు. విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్చుకునే సమయంలో రిజిస్ట్రేషన్ ఫీజు రూ.500, అడ్మిషన్ టెస్టు ఫీజు రూ.500, అడ్మిషన్ ఫీజు అన్ని తరగతుల వారికి రూ.5వేల నుంచి రూ.8 వేల వరకు వసూలు చేస్తున్నారు. తరగతిని బట్టి ట్యూషన ఫీజు నిర్ణయించారు. యూకేజీకి రూ.25 వేలు, పదో తరగతికి రూ.58వేల వరకు నిర్ణయించారు. కొన్ని పెద్ద పాఠశాల ల్లో అయితే మరో 25 శాతం నుంచి 40 శాతం వరకు పెంచారు. దీనికి తోడు స్కూల్ యూనిఫామ్స్, షూ, టై, బెల్ట్‌కు రూ.6 వేల మిగతా 2లో

# శ్రీవారి సేవలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్, ఏపీ మంత్రి నారాయణ

**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని కేంద్ర, రాష్ట్ర మంత్రులు దర్శించుకున్నారు. గురు వారం ఉదయం విఐపి విరామ సమయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, ఏపీమంత్రి నారాయణలు కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.



# తిరుచానూరులో సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే పులివర్తి నాని



8లో

తిరుమల శ్రీవారిని గురువారం సీఎం చంద్రబాబు దర్శించుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి తిరుచానూరులోని పద్మావతి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడుకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఘన స్వాగతం పలికారు.

# శ్రీవారిని దర్శించుకున్న ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

తిరుమల శ్రీవారిని కుటుంబ సభ్యులతో కలసి వైకుంఠ క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయ ప్రవేశం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు

ఆలయ మహద్వారం వద్ద ఆలయ మర్యాదలతో చంద్రబాబుకు ఇస్తికఫల్ స్వాగతం పలికిన ఆలయ అధికారులు, అర్చకులు

ధ్వజస్తంభంకు నమస్కరించి బంగారు వాకిలిలోకి ప్రవేశించిన చంద్రబాబు

వివరాలు 8లో



# ప్రైవేట్ కాలేజీలు, కాన్వెంట్‌లలో ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు

(మొదటిపేజీ తరువాయి)

నుంచి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారు. బస్సు ఫీజు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నారు. మొత్తం ఫీజు లెక్కలు చూసిన విద్యార్థుల తల్లి దండ్రుల గుండె గుబేల్ మంటోంది. కానీ పిల్లల భవిషత్తు కోసం ఎంత ఖర్చు అయినా మంచి పాఠశాలల్లో చేర్పించాలన్న నిర్ణయం తీసుకొని ఒక్కో పిల్లాడిపై సూమారు రూ. 55 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారు. హాస్టల్ సౌకర్యం ఉంటే ఒక్కొ విద్యార్థికి రూ.1.5 లక్షల వరకు చెల్లించాల్సిన పరిస్థితి ఉంది.

**అధిక ఫీజుల నియంత్రణపై అధికారుల పట్టింపేది...?**

కూలీ, నాలీ పనులు చేసుకొని పిల్లలను చదివించాలనే తల్లిదండ్రులకు ఫీజులు చెల్లించలేక ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధికంగా ఫీజులు పెంచడంతో నిరుపేద, మధ్య తరగతి ప్రజలకు




పెనుభారంగా మారింది. అధిక ఫీజులను నియంత్రించాల్సిన అధికారులు సైతం తమకేమి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తూ పాఠశాలల వైపు కన్నెత్తి చూడటం లేదని వాస్తవ సత్యమని విద్యార్థి సంఘాల నేతలు, తల్లిదండ్రులు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. దీంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల మోత మోగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లపై దృష్టి సారించి నివారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**అవసరంలేని పుస్తకాలను కొనిస్తున్నారు : విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన...**

విద్యార్థులకు అవసరంలేని స్టడీ మెటీరియల్, నోట్ పుస్తకాలను విక్రయిస్తుండటం వల్ల ఆర్థిక భారం పడుతోంది. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాటు స్టడీ మెటీరియల్ అంటూ విద్యార్థులతో కొనిస్తున్నారు. పాఠ్య పుస్తకాల్లో పాఠ్యాంశాలను ఉపాధ్యాయులచే చెప్పించి నోట్స్ రాయించాల్సిన యాజమాన్యాలు స్టడీ మెటీరియల్ అంటూ విక్రయిస్తూ రూ.వేలల్లో వసూలు చేస్తున్నారు. ఓ వైపు అధిక ఫీజుల వసూలుతో పాటు టై, బెల్టు, బ్యాడ్జి, గుర్తింపు కార్డుల పేరుతో వేలల్లో డబ్బులను వసూలు చేస్తున్నారు. అలాంటి పాఠశాలలపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలి

**ఉపాధి కోల్పోతున్నాం...బుక్ స్టాల్ యజమాని శ్రీకాళహస్తి**

ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్, నోట్ పుస్తకాలు మొదల గునవి విక్రయించటం వల్ల బుక్ స్టాల్స్‌లో కొనుగోళ్లు తగ్గాయి. జిల్లా వ్యాప్తంగా 50కి పైగా బుక్‌స్టాళ్లు ఉన్నాయి. పాఠశాలల్లో పుస్తకాలు విక్రయించడం ద్వారా పుస్తకాలు అమ్ముడు పోక తాము పెట్టిన పెట్టుబడులు, ఇంటి అద్దెలు సైతం వెళ్లక అనేక ఇబ్బందులు పడుతున్నాం. సంబంధితఅధికారులు మా జీవనోపాధి కోల్పోకుండా చర్యలు చేపట్టాలి

**ఆర్థిక దోపిడీని అరికట్టాలి కేల ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకుడు....** ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు, స్టడీ మెటీరియల్, నోట్ పుస్తకాల విక్రయాల పేరుతో విద్యార్థుల నుంచి రూ.వేలల్లో వసూలు చేస్తున్నారు. విద్యార్థుల తరగతికి మించి పుస్తకాలు కొనిస్తూ ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పుస్తకాల మోత బరువుతో బాల్యం బరువెక్కుతోంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా పాఠశాలల్లో స్టడీ మెటీరియల్, నోట్ పుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలలపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి ఆర్థిక దోపిడీని అరికట్టాలి అని శ్రీకాళహస్తి విద్యాశాఖ అధికారులను కోరారు. శ్రీకాళహస్తి పట్టణం. నారాయణ, చైతన్య. భాష్యం, రాయలసీమ, ఆక్సుర్డ్ విక్రమ్, ఎంజీఎం, తదితర కాలేజీలు, కాన్వెంట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్‌ని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



# టీటీడీతోనే ప్రక్షాళన ప్రారంభిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

విస్తరిస్తామని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి ఆలయాలను నిర్మిస్తామనీ, ముస్లీంలకు మక్కా, క్రిస్టియన్లకు వాటికన్‌సిటీ ఎలాగో హిందువులకు తిరుమల పవిత్ర క్షేత్రమన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలలో గోవింద నామం తప్ప ఇంకేమీ వినపడకూడకుండా చేస్తామన్నారు. గత ఐదేళ్లలో తిరుమలను అన్నివిధాల భ్రష్టు పట్టించారనీ, గంజాయి, మద్యం, నిషేధిత వస్తువులు తిరుమలలో యధేచ్ఛగా దొరికాయన్నారు. శ్రీవారి దగ్గర అపచారం చేసినవారు ఈ జన్మలోనే శిక్ష అనుభవిస్తారన్నారు. వైసీపీలో ఎర్రచందనం స్మగ్లర్‌కే సీటు ఇచ్చారని ఆరోపించారు. తాను మంచినే ప్రోత్సాహిస్తాననీ, చెడును తుంగలోకి తొక్కేస్తానని తేల్చి చెప్పారు. చంద్రబాబు 4.0ను ప్రజలు చూడబోతున్నారని చెప్పారు. కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని అధికారులకు, ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. రాజకీయ ముసుగులో నేరాలు చేస్తే తాను సహించనన్నారు. తాను నేరస్తులను నేరస్తులుగానే చూస్తానని తేల్చి చెప్పారు.

# సాయి సుధాలో వైద్య శిబిరానికి విశేష స్పందన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక తిలక్ రోడ్డులోని శ్రీసాయి సుధా కంటి ఆసుపత్రిలో గురువారం నిర్వహించిన రెటీనా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సాయి సుధా కంటి ఆసుపత్రి మేనేజర్ డైరెక్టర్ డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి పాల్గొని కంటి వైద్య పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ రాళ్లపల్లి సుధా రాణి మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరానికి సుమారు 50 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి సలహాలు సూచనలు అందించారు. అలాగే కంటిలో లోపాలను గుర్తించి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. మధుమేహం ఉన్న వారిలో డయాబెటిక్ రెటినోపతి అనే కంటి



వ్యాధి వస్తుందని అలాంటప్పుడు రక్తంలో చెక్కర స్థాయి రెటీనాలోని రక్తనాళాలను దెబ్బతిస్తాయని తెలిపారు. రెటీనా అనేది కంటి లోపల భాగంలో కాంతి సెన్సిటివ్ భాగమని, డయాబెటిక్ రెటీనోపతి ప్రారంభ దశలో దృష్టి సారిస్తే నివారణ చర్యలు తీసుకోవచ్చున్నారు. ఈ వ్యాధి రెటీనో పతి అభివృద్ధి చెందుతున్నప్పుడు దృష్టి ప్రభావితం కావచ్చు ఆ పరిస్థితిని చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేస్తే పూర్తిగా దృష్టిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. డయాబెటిస్ ఉన్నవారు ప్రతి 3 నెలలకు ఒకసారి తప్పనిసరిగా వైద్యులను సంప్రదించి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నట్లయితే, మధుమేహ వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చని తెలిపారు. తద్వారా డయాబెటిక్, రెటీనోపతి బారిన పడకుండా కంటి చూపు కోల్పోకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో హాస్పటల్ సిబ్బంది చిట్టెమ్మ, హిమ బిందు, మహేష్ సునీత పాల్గొన్నారు.

# రోడ్డు మధ్యలో గొయ్యి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణంలోని అగరబత్తి కాలనీలోని రోడ్డుకు మధ్యలో కల్వర్టుమధ్యలో కూలిపోవడం జరిగింది.గతంలో నిర్మాణం చేపట్టిన వారు నాణ్యత పరిమాణాలను పాటించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనాప్పటికీ అగరబత్తి కాలనీ నుండిగంటవూర్ పోవు రహదారి మధ్యలో ఈ గోతి ఏర్పడడం వలన రాత్రిపూట వెళ్లే ద్విచక్ర వాహనదారులు పాదచారులు ఆ గోతిలో పడి గాయాల పాలవుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ సంబంధితమున్సిపల్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఆ గోతికి తాత్కాలిక మరమ్మతులు చేపడితే కొద్ది మేరకు ప్రమాదాలను నివారించవచ్చునని అగరబత్తి కాలనీవాసులు తెలిపారు.



# గోల్డ్ షాప్ అసోసియేషన్ ఎమ్మెల్యేకు ఘన సన్మానం

**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో గోల్డ్ షాప్ అసోసియేషన్ పూత్తులపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ గురువారం జుత్తు జువెలర్స్ షాప్ లో అసోసియేషన్ నాయకులు సన్మానం చేశారు ఎమ్మెల్యే పూతలపట్టు ఘనవిజయం సాధించారని అసోసియేషన్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు వైస్ ప్రెసిడెంట్ జితేంద్ర కుమార్ మాట్లాడుతూ ఒక జర్నలిస్టుగా ఉండి మీరు ఎమ్మెల్యే గెలవడం ఎంతో మాకు ఆనందంగా ఉందని కొనియాడారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ సెక్రటరీ చిన్ని జాయింట్ సెక్రెటరీ లలిత్ కుమార్ ట్రెజరర్ ఆర్ సి కిషోర్ సీనియర్ల జర్నలిస్ట్ రాజేంద్ర శుభాకాంక్షలు తెలిపారు అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



# స్థానికులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

స్థానికులకు అండగా ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ మరింత చేయూతనందిస్తానని స్థానికులకు జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. రాయలసీమలో అత్యధిక మెజార్టీతో గెలిచిన ఆరణి శ్రీనివాసులను అభినందించెందుకు అన్ని వర్గాల ప్రజలు వెళ్ళువెత్తారు. ఆయన నివాసం గురువారం సాయంత్రం కోలాహలంగా మారింది. జనసేన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఇంటి వద్ద సందడి నెలకొంది. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, డాక్టర్ శివశంకర్, స్విమ్స్ డాక్టర్లు, ఎంఆర్ పల్లి మాజీ సర్పంచ్ మమత, స్థానిక నేతలు గురువారం ఎమ్మెల్యే నివాసంలో ఆరణి శ్రీనివాసులును కలసి పుష్పగుచ్చాలు అందించి శాలువులతో సత్కరించి అభినందించారు.







## ఆంధ్రకు ఆయువుపట్టు ప్రత్యేక హోదా....
## చంద్రబాబు తోనే సాధ్యం : రాజకీయ విశ్లేషకులు గురు ప్రసాద్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్ :** ఆంధ్రకు ఆయు పట్టు ప్రత్యేక హోదా అది చంద్రబాబు తోనే సాధ్యం అని రాజకీయ విశ్లేషకులు గురు ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీలో కూటమి ప్రభంజనంతో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలోనూ ఆయనదే పై చేయి అన్నారు. చంద్రబాబు హయాంలోని రాష్ట్రం రాకెట్ వేగంతో ఏపీ అభివృద్ధి చెందుతుందనీ స్పష్టం చేశారు. బాబు ముక్కుసూటి మనిషి, సౌమ్యుడు, రాజకీయ వేత్త, అలుపెరగని యోధుడు ఆంధ్రకు ఏదో చేయాలని తపన, కసి ఆయనకు విజయాన్ని వరించిందని తెలిపారు. చంద్రబాబు వల్లే ఆంధ్రాకు ప్రత్యేక హోదా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరుస్థాయిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటారని తెలియజేశారు. అంతేకాకుండా రాష్ట్రంలోని ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలనుంచడంలో ముందు ఉంటారని ఆనందం వ్యక్తం చేశారు. కులమతాలకు అతీతంగా అందరికీ మనునాలను పొంది కేంద్రంలో చక్రం తిప్పే శక్తి ఉన్న ఏకైక వ్యక్తి చంద్రబాబు నని స్పష్టం చేశారు.



## నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ రాజీనామా

**నాయుడు పేట, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భారీ పరాజయం పొందడంతో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణుల రాజీనామాల పరంపర మొదలైంది. అందులో భాగంగానే నాయుడుపేట ఏఎంసి చైర్మన్ గా ఉన్న నాయుడుపేట పట్టణానికి చెందిన తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి గురువారం తన పదవికి రాజీనామా చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తనను నాయుడుపేట ఏఎంసి చైర్మన్ గా నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, ఇన్నేళ్లు సహకరించి,ప్రోత్సహించిన సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కు కృతజ్ఞతలు తెలియజేశారు. తన విధుల నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని నాయుడుపేట ఏఎంసీ సెక్రటరీకి అందజేసినట్లు తెలిపారు.



## వరి పంట పరిశీలించిన ఏడిఏ

**కార్వేటనగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం అన్నూరు పంచాయతీలో పండించిన వరి పంటను చిత్తూరు ఏడిఏ ఉమా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రైతులు పండించిన పంట పొలాల్లో ప్రతి పంటను పరిశీలించి రైతులకు సలహా సూచనలు ఇచ్చారు. రైతుల ఎటువంటి మందులు పిచ్చికారి చేయాలని అంశాన్ని ప్రతి ఒక్కరికి వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి హేమలత సిబ్బంది రైతు భరోసా సిబ్బందిరైతులు పాల్గొన్నారు.



## సీఎంగా బాధ్యతలు చేపట్టడం పట్ల సంబరాలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం బాధ్యతలు చేపట్టడంతో వెదురు కుప్పం మండలంలో సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రమైన వెదురుకుప్పంలో క్లస్టర్ ఇంచార్జ్ మోహన మురళి ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి కేక్ కట్ చేశారు. పలువురికి పంచిపెట్టారు. అదేవిధంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే థామస్‌కు వెదురు కుప్పంలో 512 ఓట్లు మెజార్టీ లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోలార్ చిన్నప్ప, కోదండ రెడ్డి, మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, టైలర్ దాసు, సుబ్బరాయులు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలు ప్రభుత్వ బడుల్లో చేరాలి- ప్రగతి సంస్థ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం స్కూల్స్ పున ప్రారంభం అవ్వడంతో బాలకార్మికుల డ్రాప్ అవుట్లను తిరిగి బడికి పంపించడానికి ఏ ఎల్ ఎస్ కో ఆర్డినేటర్ శ్రీధర్, ప్రగతి సంస్థ సహకారంతో కుమ్మరి మిట్ట, నచ్చనేరి, చిందేపల్లి గ్రామాలను సందర్శించడం జరిగింది. దీనిలో బాగంగా శ్రీధర్ ప్రతి గ్రామంలో స్కూల్స్ విసిట్ చేసి, రిజిస్టర్లు, స్కూల్ స్ట్రెంత్ చెక్ చేయడం జరిగింది. మూడు గ్రామాలలో చైల్డ్ లేబర్స్, డ్రాప్ అవుట్స్ లతో మాట్లాడి చదువు యొక్క ప్రాముఖ్యతను తెలిపి, బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని తెలిపారు. పిల్లలందరినీ తిరిగి బడికి పంపేల చేస్తామని తెలిపారు. ఎక్కడైతే చదువుకునే పిల్లలు ఉండి, టీచర్ లేరో అక్కడ కొత్త టీచర్లను కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రగతి సిబ్బంది శిరీష, సురేష్ పాల్గొన్నారు.



## అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

**ఎంపీపీ మహాసముద్రం హేమలత సురేష్ రెడ్డి**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రతి గ్రామ అభివృద్ధి చెందాలంటే అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మండల ఎంపీపీ మహాసముద్రం హేమలత సురేష్ రెడ్డి అన్నారు. గురువారం పెనుమూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మొదటగా పెనుమూరు మండల మైనార్టీ కోఆప్షన్ నెంబర్ అనారోగ్యంతో మృతి చెందిన మురాద్ ఖాన్‌కు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. సర్వసభ్య సమావేశం అధ్యక్షతన అధికారులు ప్రజాప్రతినిధులు తరపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆంధ్ర రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర మంత్రులకు పెనుమూరు మండల ప్రజలు, అధికారుల , ప్రజా ప్రతినిధులు తరపున ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలిపారు. అనంతరం శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ శాఖలోని సమస్యలపై రామ కృష్ణాపురం సర్పంచ్ దూది వెంకటేష్ మాట్లాడుతూ మండల పరిధిలోని బి అగ్రహారం కాలనీలో స్మశాన స్థలం సమస్యగా మారిందని రెవెన్యూ అధికారులు స్పందించి స్థల సర్వే ని చేపట్టి గ్రామానికి స్మశాన స్థలాన్ని ఏర్పాటు చేయాలని సమావేశంలో అధికారులకు తీసుకొచ్చారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి రాజేంద్ర మాట్లాడుతూ 2023- 24 సంవత్సరాలు పాఠశాలల ప్రారంభంలో భాగంగా ప్రభుత్వం విద్యార్థులకు మొదటి విడత పాఠ్యపుస్తకలను పంపిణీచడం జరిగిందని, అదేవిధంగా విద్యార్థులకు యూనిఫామ్ త్వరలోనే అందించిన ఉన్నట్లు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి హాజరుకాని శాఖల వారిపై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలకు ఒకసారి సర్వసభ్య సమావేశాన్ని కూడా హాజరు కాకపోతే ఈ శాఖ అధికారులు ఏమాత్రం విధులు ఎలా నిర్వహిస్తున్నారు తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తాసిల్దార్ సుభద్ర, జడ్పిటిసి సభ్యుడు దొరస్వామి యాదవ్, మండల శాఖ అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఇళ్లు కట్టుకున్న ప్రతి పేదవానికి కరెంట్ మీటర్లకు
## పేదలకు నో అబ్జెక్షన్ లెటర్లు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తుమ్మలగుంట గ్రామ పంచాయతీలో పేదవాళ్ళు ఇండ్లు కట్టుకొని చాలాకాలముగా కరెంటు కనెక్షన్లు పంచాయతీల పన్నులు పెండింగ్‌లో ఉన్న పేద వాళ్ళకు పులివర్తి నాని సిఫార్స్(ఆదేశాల) మేరకు తుమ్మలగుంట తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర వాణిజ్య విభాగము ఆర్గనైజింగ్ సెక్రటరీ బిరుదాల భాస్కర్ రెడ్డి,రైతు నాయకుడు బిరుదాల క్రిష్ణారెడ్డి,యువత నాయకుడు పార్లపల్లి భరత్ కుమార్ రెడ్డిలు పంచాయతీ ఆఫీస్ వారు కలిసి కరెంట్ మీటర్లు ఇప్పించుటకు,పంచాయతీ పన్ను కొరకు ఇండ్ల వద్దకు వెళ్లి పరిశీలించి నో అబ్జెక్షన్స్ ధ్రువపత్రాలు ఇచ్చి మీటర్ల కనెక్షన్ల కు సిద్ధం చేశారు. ఇచ్చిన మాట ప్రకారము సహాయము చేస్తున్నందుకు పేద వారు అందరు నానికి కృతజ్ఞతలు తెలియ చేసారు.

## శాంతినికేతన్ స్కూల్ పేరిట భారీ మోసం

**- పిల్లల జీవితాల్లో ఆడుకుంటున్నారు శాంతి నికేతన్ యాజమాన్యం**

**- మెయిన్ రోడ్డు పక్కన ప్రహరీ గోడ లెకుండా వున్న స్కూలు. పిల్లలకి ఏం అయినా జరిగితే ఎవరు కారణం అంటున్న ప్రజలు**

**- ఎంఈఓకి అర్జీ ఇస్తున్న రామకుప్పం ప్రజలు**

**రామకుప్పం, మేజర్‌న్యూస్:** రామకుప్పం బందర్లపల్లి పంచాయితీలో శాంతిని కేతాన్ స్కూల్ ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాలను నడుపు తూ పేద విద్యార్థులతో చలగాటమాడుతున్నటువంటి శాంతినికేతన్ స్కూల్ యాజమాన్యం కనీసం చదువుకుంటున్నటువంటి పిల్లలకు సౌకర్యాలు లేవు రామకుప్పం బంధార్లపల్లి వెళ్ళు రోడ్డును కూడా ఆక్రమించి యాజమాన్యం పేద విద్యార్థుల దగ్గర భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తల్లిదండ్రులు వాపోతున్నారు కనీసం చదువు చెప్పడానికి అర్హత లేని ఉపాధ్యాయులు చే మోసపూరితమైనటువంటి విద్య అందిస్తున్న శాంతినికేతన్ యాజమాన్యం ఎడ్యుకేషన్ అప్రూవల్స్ లేకపోయినా పాఠశాలలను ఎలా రన్ చేస్తున్నారు అని మాట్లాడుకుంటున్న రామ కుప్పం మండల ప్రజలు జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన. దీనిపై అదికారులు తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకొంట ఉన్నారు.



## క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే నివారణ

**గూడూరు, మేజర్‌న్యూస్:** క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే నివారణ సులభమవుతుందని పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరీ శంకర్ పేర్కొన్నారు. గురువారం ఉదయం చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత క్యాన్సర్ వ్యాధి శిబిరాన్ని నిర్వహించారు. తిరుపతిలోని టాటా ఇనిస్ట్యూట్ ఆఫ్ క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో టౌన్ హాల్ లో ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా సీఈవో సీతారామ నాయుడు మాట్లాగుతూ క్యాన్సర్ వ్యాధి ప్రమాదకరమైనా ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా నివారణ సాధ్యమౌతుందన్నారు. ప్రస్తుతం క్యాన్సర్‌కు ఆధునిక వైద్య పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని అన్ని రకాల క్యాన్సర్ నివారణ చేయగలుగుతున్నట్లు తెలిపారు. గ్రామీణులకు క్యాన్సర్ ఇతర ఆరోగ్య సమస్యలపై అవగామన కల్పిస్తూ క్యాన్సర్‌పై ఉన్న అపోహను తొలగించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీనియర్ వైద్య నిపుణులైన అనుభవం గల స్పెషలిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో 50 మందికి రొమ్ము కేన్సర్, నోటి క్యాన్సర్, యోని ముఖ ద్వార క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి వారికి తగు సలహాలు, సూచనలు, అవగాహనా కల్పించడం జరిగింది అన్నారు. మరియు 50 మందికి ఉచితంగా రక్త పరీక్షలు, చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్, కృష్ణ గల్లా, టాటా క్యాన్సర్ హాస్పిటల్ సిబ్బంది రెడ్డి కుమారి తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూలో అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించను...

# అంచనా వేయండి... అభివృద్ధికి పునాదులు వేస్తాం...

## అధికారులకు ఎమ్మెల్యే పులివర్తి నాని దిశానిర్దేశం...

**చంద్రగిరి, మేజర్ న్యూస్:**

చంద్రగిరి మండలం వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు, కాలువల పూర్తి నివేదిక సిద్ధం చేసి వ్యయాన్ని అంచనా వేస్తే అభివృద్ధికి పునాదులు వేస్తామని ఎమ్మెల్యే పులివర్తి నాని మండల పరిషత్, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులకు దిశానిర్దేశం చేశారు. గురువారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో మూడు శాఖల అధికారులతో ఎమ్మెల్యే పులివర్తి నాని సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నుంచి శ్రీనివాసమంగాపురం వరకు ఉన్న రోడ్డు అధ్వాన్నంగా ఉందని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.



అర్హులైన ముస్లింలకు ఇంటి స్థలాలు, రైతుల పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని అలాగే పెండింగ్ ఉన్న రెవెన్యూ భవన నిర్మాణా నికి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలు పునఃప్రారంభమైయ్యాని విద్యార్థులకు అసౌక ర్యం కలగకుండా స్కూల్, కళాశాలలో బెంచీల మరమ్మత్తుల చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. గతం గురించి అనవసరమన్న ఆయన ప్రజలు ఏ సమస్యతో వచ్చినా రెవెన్యూ అధికారులు ఎలాంటి లాభాపేక్ష లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. నా పేరు చెప్పి ఎవరైనా వస్తే విషయాన్ని నా దృష్టికి తీసుకురాలని ఆదేశించారు. నేను అవినీతికి పాల్పడనని, అలాగే అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా అధికారులు తమ విధులు నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో చర్చించారు. వారి సూచనలు, సలహాలు తీసుకున్నారు. అందరూ కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళుదామని పేర్కొన్నారు.



# ఏపీ సీఎం చంద్రబాబుతో కలిసి శ్రీవారి దర్శించుకున్న దగ్గుమల్ల ప్రసాద్ రావు

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామిని చిత్తూరు ఎంపీ దగ్గు మల్ల ప్రసాద్ రావు దర్శించుకున్నారు. గురువారం ఉదయం ఆయన విఐపి విరామ సమయంలో తిరుమలేసిని దర్శించుకున్నారు. అనంతరం తిరుమల ఆలయంలోని రంగనాయకుల మండపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి వేద ఆశీర్వచనము అందుకున్నారు. తర్వాత తిరుమలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పాల్గొన్నారు.

## జిల్లా జడ్పీ చైర్మన్ పీఠం కోసం

# కాపిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ప్రయత్నాలు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:**

ఉమ్మడి చిత్తూరు జిల్లా జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ గా శ్రీకాళహస్తి జడ్పిటిసి కాపిరెడ్డి వేంకటసుబ్బారెడ్డిని చైర్మన్ పదవిని కుట్టబెట్టే యోచనలో ఉన్నట్టు సమాచారం. ప్రభుత్వం మారడంతో తెలుగుదేశం పార్టీలో ఉన్న జడ్పిటిసి లో ఒకరు జడ్పి పీఠం కైవసం చేసుకోవడానికి పావులు కదుపుతున్నట్లు సమాచారం. తాజా మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్‌గా శ్రీనివాసులు ఎన్నికయ్యారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుడైన శ్రీనివాసులు చైర్మన్గా నియమించిన తర్వాత ఎటువంటి ప్రాధాన్యత తోటి జడ్పిటిసి సభ్యులకు అందించలేదు కావున అటువంటి వ్యక్తితో కలిసి నడవడానికి మిగతా జిల్లాలోని జడ్పిటిసి సభ్యులందరూ సమచితంగా లేరు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో జిల్లా పరిషత్ చైర్మన్ సీట్ పై నీలి నీడలో కమ్ము కుంటు న్నాయి. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి నియో జకవర్గంలో వున్న శ్రీకాళహస్తి జడ్పిటిసి కాపిరెడ్డి వెంకటసుబ్బా రెడ్డికి జడ్పీ చైర్మన్ పదవి దక్కే అవకాశాలు మెండుగా ఉన్నా యని తెలుస్తోంది. వైసిపి పాలనలో మాజీ మంత్రి



పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి టీడీపి నేతలపై చేయించిన, చేసిన దాడులు, అక్రమ కేసులు భనాయించి టిడిపి నాయకులు పెద్దిరెడ్డి ఆది పద్యానికి అడ్డుకట్ట వేయాలని ఏచర్లో ఉన్నట్టు సమాచారం పైగా గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అంగళ్లు వద్ద దాడి చేయించి తెలుగుదేశం నాయకులపై అక్రమ కేసులు బనయించిన విషయం తెలిసిందే దీంతో జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని తెలుగుదేశంలో చేరిన జడ్పిటిసి కాపిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి జడ్పీ చైర్మన్ పీఠంపై కూర్చోబెట్టినందుకు టిడిపి నాయకులు పావులు కదుపుతున్నట్టు సమాచారం.

వాస్తవానికి జడ్పీ చైర్మన్ శ్రీనివాసులపై ఎలాంటి వివక్ష లేకు రామచంద్ర రెడ్డి పై ఉన్నా రాజకీయ విభేదాల వల్లే జడ్పీ చైర్మన్ పదవిని టిడిపి జెడ్పీటిసి కాపిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి నీ జడ్పీ చైర్మన్ పీఠంపై కూర్చుని పెట్టేందుకు ప్రయత్నాలు చేసినట్టు సమాచారం. మరి ఇందులో వాస్తవం ఎంత ఉందో తెలియాలంటే మరికొద్ది రోజులు వేసి చూడాల్సిందే.



# ముఖ్యమంత్రి, మంత్రికి ఆదిమూలం సాదర వీడ్కోలు

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:**

రేణిగుంట ఎయిర్పోర్ట్ నుండి తిరుగు ప్రయాణమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,మంత్రి వర్యులు నారా లోకేష్‌కి, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ సాదర వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ సన్మానించిన నియోజకవర్గ ఇన్చార్జ్ యుగంధర్

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్‌ను జనసేన



గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ పొన్న. వారి బృందం ఘనంగా సన్మానించారు. అదేవిధంగా జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగర్ మండల అధ్యక్షులు శోభన్ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, జిల్లా కార్యక్రమ కమిటీ సభ్యులు భాను చంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలవాసులు ఎమ్మెల్యే ఆరణికి రాజు యాదవ్ అభినందనలు

## అండగా నిలిచి ఆదరిస్తా...తిరుమల వాసులకు ఎమ్మెల్యే భరోసా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:**

తిరుమలలో నివాసముంటున్న స్థానికులకు అన్ని విధాలుగా అండగా నిలిచి వారికి తన పూర్తి సహాయ సహకారాలు ఆదరిస్తానని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. తిరుమల టిడిపి అధ్యక్షులు రాజు యాదవ్ ఆధ్వర్యంలో తిరుమలవాసులు గురువారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను



ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సన్మానిస్తున్న రాజు యాదవ్

కలసి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. తిరుమలలోని సమస్యలను రాజు యాదవ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వైసిపి నేతలు తిరుమలలో తొలగించిన సంఘమిత్ర లను తిరిగి కొనసాగించాలని కోరారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో తిరుమలలో అనధికారంగా పెట్టిన తట్టలు, అనుమతి లేని హకర్ లైసెన్స్‌లు రద్దు చేసి తిరుమలవాసులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. తిరుమలలో వైసిపి నేతలు చేసిన అన్ని అక్రమాలు వెలికి తీసి తిరుమలవాసులకి అండగా నిలిచి తిరుమల వాసులకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల టిడిపి నాయకులు, తిరుమలవాసులు పాల్గొన్నారు.

## దేపూరు భారతికి విద్యాదాత సిహెచ్ సాంబయ్య స్మారక అవార్డు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.భారతికి విద్యాదాత సిహెచ్ సాంబయ్య స్మారక అవార్డు అందజేసి సత్కరించారు. ఈ మేరకు గురువారం గుంటూరులోని బృందావన్ గార్డెన్స్ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అన్నమయ్య కళావేదికపై ఆత్మీయ ఆర్ట్స్ థియేటర్, సాంబయ్య స్మారక పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో సాంబయ్య 30వ వర్ధంతి, 15వ వార్షికోత్సవం ఈ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ భాస్కరరావు సభకు అధ్యక్షతన నిర్వహించారు.. వైస్ చాన్సలర్ భారతి విద్యా రంగంలో చేసినటు వంటి కృషికి, పరిశోధనలు బోధనలు మరియు ఆమె అందుకున్న అవార్డులు, వైస్ చాన్సలర్ చేసినటువంటి అభివృద్ధి పనుల కు గుర్తింపుగా ఈ అవార్డును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పయ్యావుల పార్వతి, పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో నారా కుటుంబంతో బొజ్జల కుటుంబం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భాను ప్రకాష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పుత్తూరు మునిసిపల్ అధికారులు



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ని పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎంఎన్ రెడ్డి, మునిసిపల్ అధికారులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## సీఎం చంద్రబాబుకు వీడ్కోలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఘన వీడ్కోలు లభించింది. ముఖ్యమంత్రి రెండు రోజుల పర్యటన ముగించు కొని గురువారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలసి ఘనవిడుకులు పలికారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రభుత్వంకు అభినందనలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయుల కోరుకున్న ప్రభుత్వం వచ్చిందని ఏపీ సిపిఎస్ ఉద్యోగులు సంఘాల నాయకులు రేగంటి దేవానంద్, సుబ్బారెడ్డి తెలియజేశారు. ఉద్యోగులు సంక్షేమం గురించి కూడ మీరు, ప్రభుత్వం ఆలోచించండి సార్ అని చెప్పాం, తప్పనిసరిగా ఆలోచిస్తాం, మీము గెలవడం లో ఉద్యోగులు కృషి చాలా ఉంది, వారికి మంచి చేసే విధంగా మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటామని బొజ్జల సుధీర్ రెడ్డి ఉపాధ్యాయులకు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు పోస్ట్ ల్ బ్యాలెట్ ద్వారా ఉహించని విధంగా మాకు మద్దతు తెలిపారు, మీము ఎప్పటికీ మరవలేం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ జిల్లా నాయకులు శ్రీనాథ్, విజయమ్మ, గంగయ్య, భాష తదితరులు పాల్గొన్నారు.

## గురజాలకు అధికార యంత్రాంగం శుభాకాంక్షలు





**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలలో గెలుపు సాధించిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌ను స్థానిక ప్రభుత్వ ఉద్యోగులు గురువారం బి వి రెడ్డి కాలనీ నందు గల ఎంఎల్‌ఏ గురజాల జగన్ మోహన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు టూ టౌన్ సిఐ ఉలసయ్య, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగ సంఘాల సభ్యులు, ప్రజలు, మహిళలు, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్ కేసులో నూతన తీర్పు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** యాక్సిడెంట్ కేసులో నేరం నిరూపణ కావడంతో ముద్దాయికి జడ్జి విష్ణువర్మ నూతన తీర్పును ఇచ్చారు. వివరాల్లోకి వెళితే 2022వ సంవత్సరం రోడ్డు ప్రమాదం జరిగి ఒకరు మృతిచెందిన సంఘటనలో వెంకటరమణ అనే వ్యక్తిపై నగరి పోలీస్ స్టేషన్‌లో యాక్సిడెంట్ కేసు నమోదైంది. ఈ కేసు విచారణ నగరి జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టులో గురువారం ముగింపుకు వచ్చింది. నేరం నిరూపణ కావడంతో ముద్దాయికి శిక్షపడింది. మృతుని కుటుంబానికి రూ. పదివేలు నష్టపరిహారం చెల్లించడంతో పాటు ఆరు నెలల పాటు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో కమ్యూనిటీ సర్వీస్ చేయాలని జడ్జి విష్ణువర్మ శిక్ష విధించారు. కాగా ఇలాంటి తీర్పు వెలువరించడం ఇదే మొదటిసారి అని కోర్టు సిబ్బంది తెలిపారు. కేసు వాదనలో ప్రాసిక్యూషన్ తరపున ఏపీపి ఎం.రామ శాంతి, సీఐ సురేష్, కోర్టు కానిస్టేబుల్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా బాలాజీ అనుగ్రహ సేవా ట్రస్ట్ వార్షిక వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భవానినగర్‌లోని బాలాజీ అనుగ్రహ సేవా ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎస్ఎం. ముఖార్బను, ట్రస్టీ ఎస్ఎం రెహమాన్, మేనేజర్ ఎస్.మహమ్మద్ల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వార్షిక వేడుకలను పురస్కరించుకొని మహిళలకు ఉచితంగా చీరలు, అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనంతరం ముబారక్ భాను మాట్లాడుతూ పరమాత్మ స్వరూపుడైన మహా అవతార్ బాలాజీ పేరుపైన కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. వార్షికోత్సవం సందర్భంగా పేదలకు వస్త్ర, అన్నదానం చేయడం సంతృప్తినిచ్చిందని తెలిపారు. ప్రతి ఒక్కరు ధ్యానాన్ని తమ జీవితంలో నిత్య కార్యక్రమంగా మార్చుకోవా లన్నారు. ధ్యానం ద్వారా మన కర్మలు తొలగి గురువు అనుగ్రహంతో సంస్కరించబడి ఉత్తమ కర్మక ద్వారా మనతో పాటు కుటుంబానికి సైతం మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో యువకుడిమృతి



గుండె పోటుతో మృతి చెందిన పవన్ కుమార్

పెనుమూరు, మేజర్ న్యూస్: గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన పెనుమూరు మండలం చార్వ్గాని పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు వివరాలు ఉన్నాయి. చార్వ్గానిపల్లి గ్రామానికి చెందిన ఆర్ ఈశ్వర్ కుమారుడు ఆర్ పవన్ కుమార్(24) అనే యువకుడు బుధవారం రాత్రి గుండుపోటుతో తన నివాసంలోనే మృతి చెందాడని తెలిపారు. ఇతను డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తూ ఉన్నాడు. రెండేళ్ల క్రితమే అతనికి వివాహమైందని తనకు భార్య ఓ కుమారుడు ఉన్నారని అయితే చిన్న వయసులోనే గుండెపోటు రావడంతో పవన్ కుమార్ మృతి చెందడం వల్ల ఆ కుటుంబం రోడ్డున పడిందని బంధువులు కుటుంబీకులు తీవ్రంగా కన్నీరు మున్నీరయ్యారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతో సంబరాలు



కార్వేటినగరం, మేజర్ న్యూస్: కార్వేటినగరం మేజర్ పంచాయతీ గుండు గురు స్వామి వీధి బూత్ నంబర్ 90 లో నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్న తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కార్వేటినగరం పంచాయతీ అధ్యక్షులు జగన్నాథం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు వాసు దేవ రెడ్డి,నట రాజ, కే.జే.కుమార్, బి.జే.పి. నాయకులు యువ రాజ్, త్యాగ రాజ, వెంకట కృష్ణ,కృష్ణయ్య, రోహిత్, నౌషాద్, యాకూబ్, మున్న,పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి చిత్రపటాన్ని సన్నిధి వీధుల్లో ఊరేగించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో : శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే యస్సి వి నాయుడు



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం అనంతరం తిరుమల దర్శనానికి విచ్చేసి, తిరుగు ప్రయాణంలో తిరుపతి విమానాశ్రయానికి విచ్చేశారు. చంద్రబాబు నాయుడుని శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు, శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల టీడీపీ పార్టీ ఇంచార్జ్. ఎస్సి వి నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యస్సి వి నాయుడుతో పాటు స్కిట్ కళాశాల మాజీ చైర్మన్ గురుదసరథన్ పాల్గొని, కలియుగ దైవం ఏడుకొండల వెంకటేశ్వరుని ప్రతిమను బహూకరించారు. యస్సి వి నాయుడు. ప్రకాష్ నాయుడు, సుబ్రహ్మణ్యం, యచేంద్ర, సురేష్ నాయుడులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలే మిన్న

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వారాలలో పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలే మిన్న అని,వీటికి ప్రత్యామ్నాయం వేరే ఏదీ లేదని విద్యార్థుల్లో నైతిక, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించేవి,మానవత్వాన్ని పరిమళింప జేసేవి, చదువుకున్న చదువును సమాజం హితం కోసం వినియోగించేలా చేసేవి ప్రభుత్వ పాఠశాలలేనని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో నే చేర్పించి కొనసాగించాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులుకు అవగాహన కల్పించారు. గురువారం పాఠశాలలు పునఃప్రారంభ సందర్భంగా విద్యార్థులతో కలిసి తల్లిదండ్రుల ఇళ్లను సందర్శించారు. పాఠశాలకు హాజరుకాని, కొత్తగా ప్రవేశం పొందుతున్న విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడారు. విద్యార్థి పరిపూర్ణ మూర్తిమత్వం కలిగిన వ్యక్తిగా భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడాలంటే పిల్లలను ప్రభుత్వ బడిలో చదివించాలని కోరారు. ఉపాధ్యాయులు పాఠశాలలో బాధ్యతతో, చిత్త శుద్ధితో పని చేస్తున్నారని, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కూడా విద్యార్థులకు అవసరమైన సామాగ్రితో విద్యా కిట్‌లను, పోషకాలతో కూడిన మధ్యాన్న భోజనం, డిజిటల్ విద్య సమకూరుస్తుందన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ గూర్చి మిధున రెడ్డి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుంది

### : చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఐదు సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రంలో నరమేధం సృష్టించినటువంటి పెద్దిరెడ్డి కుటుంబం, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రస్తుతం శాంతి వచనాల పలకడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రాజ్ తెలిపారు. గురువారం చిత్తూరు జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, శాంతి భద్రతలు ,దౌర్జన్యాలు ఇలాంటి పెద్ద పెద్ద మాటలు మాట్లాడతా ఉంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. అన్నిటిని సర్వనాశనం చేసి, పోలీసు వ్యవస్థని ,న్యాయ వ్యవస్థని ,అధికార యంత్రాంగాన్ని ,మీడియా వ్యవస్థని సర్వనాశనం చేసి ప్రశ్నించిన వారిని చితకబాదినటువంటి పెద్దిరెడ్డి కుటుంబం నేడు అధికారం శాశ్వతం కాదన్న విషయాన్ని చాలా ఆలస్యంగా తెలుసు కున్నదని, ప్రజల దగ్గర ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని ప్రస్తుతం ఉద్యోగాలు ఇవ్వనందుకు, ప్రజలు తిరుగుబాటు చేసి ఇండ్లపై దాడి చేస్తుంటే టిడిపి వారు దాడి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ పైన నేపాన్ని నెట్టడానికి ప్రయత్నిస్తున్నారని, మాజీ మంత్రులు కొడాలి నాని, వల్లభనేని వంశీ, అంబటి రాంబాబు, లాంటి వాళ్లపైన ప్రజలు టమేటాలు, కోడిగుడ్లు విసిరితే అది భావ ప్రకటన స్వేచ్ఛ కాదా అని చెప్పి సూటిగా ప్రశ్నించారు, వైసిపి నాయకులు యొక్క అరాచకానికి ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని అన్నారు. వైవి సుబ్బారెడ్డి, విజయ్ సాయి రెడ్డి ,లాంటి నాయకులు హైకోర్టులో పిటిషన్ వేయటం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు కనిపిస్తుంది. మరోపక్క ప్రధానమంత్రికి, రాష్ట్రపతికి ఫిర్యాదు చేయడం , ఇందులో భారతీయ జనతా పార్టీ పాత్ర కూడా ఉంది అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న పోలీసులే కదా ఇప్పుడున్నది కూడా, మేమేమైనా కొత్తగా నియమించామా అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి, ఐదేళ్లు జరిగినటువంటి అరాచకం పైన బహిరంగ చర్చకు మిథున్ రెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి సిద్ధంగా ఉన్నారా అని టిడిపి నాయకులు సూటిగా ప్రశ్నించారు. ఈ మీడియా సమావేశంలో నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి వినోద్ కుమార్ ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రులకు అభినందనలు తెలుపుతున్న ప్రొఫెసర్ వైవి సుబ్బారెడ్డి

## విశ్వవిద్యాలయాలలో అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యాసంస్థల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఉన్నత విద్యాసంస్థల అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, హొూమ్ సహాయ మంత్రి బండి సంజయ్, భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మలను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ప్రొఫెసర్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ విభజన చట్టంలోని హామీల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యా సంస్థల అభివృద్ధికి నిధుల మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటు అందువల్లని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులకు శ్రీవారి క్యాలెండర్ డైరీలను అందించి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## శివయ్య అన్నదానానికి విరాళం అందిస్తున్న దాతలు

### శివయ్య నిత్య అన్నదనానికి విరాళం



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నిత్యం జరుగుతున్న నిత్య అన్నదానం పథకానికి వైజగ్ వాస్తవ్యులు బి.పోతరాజు పేరు మీద కుటుంబ సభ్యులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నందు జరుగుతున్న నిత్య అన్నదానం పథకానికి రూ.1,00,116లు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈఓ సతీష్ మల్లి పి.ఆర్.ఓ నాగభూషణం నాయక్, రవి ఏ.పీ.ఆర్ఓ గోపాల్, శ్రీనాథ్ పార్థసారథి పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలకు స్టూడెంట్ కిట్స్ సరఫరాకు శ్రీకారం

పలమనేరు, మేజర్ న్యూస్: 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించి పలమనేరులోని ప్రభుత్వ పాఠశాలలో నిల్వ ఉంచిన స్టూడెంట్ కిట్స్ పాఠ్య పుస్తకాలు బూట్లు నోట్ బుక్స్ బెల్ట్ మొదలైనవి మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలకు సరఫరా చేస్తున్నామని మండల విద్యాశాఖ అధికారులు పి. లీలారాణి, బాలుసుందరం తెలిపారు. మండలంలోని మొత్తం 6950 మందికి పాఠ్యపుస్తకాలు బూట్లు బెల్టులు నోట్ బుక్స్ లు వచ్చాయని ఇంకనూ కొన్ని సబ్జెక్టులు రావాలని అదేవిధంగా బ్యాగ్స్ యూనిఫామ్స్ రావాలని తెలిపారు. 1నుండి 5 వరకు చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు 3 జతల యూనిఫామ్ క్లాత్ బెల్ట్ 80 సీఎం తో కూడినది ఒక జత బూట్లు రెండు జతల సాక్సులు ఇంగ్లీష్ నిఘంటువు ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మూడు జతల యూనిఫామ్ చున్నితో సహా లార్జ్ సైజు బ్యాగు బెల్టులు పాఠ్య పుస్తకాలు మండలంలోని 70 పాఠశాలలకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గురువారం పాఠశాలలు పునప్రారంభం అయ్యాయి. కాబట్టి పాఠశాలలోని విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ ఇచ్చి మెటీరియల్స్ ను చక్కగా వినియోగించుకుంటూ బాగా చదివి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలిపారు. 2024 -25 నూతన విద్యాసంవత్సరానికి స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. అనంతరం ఎంఈఓ లీలారాణి బాలుర పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు బూట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల హెడ్ మాస్టర్ షంషీర్, స్టాఫ్ సీఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు హాజరైనారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి హెూదాలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తిరుమలలో పత్రికా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.



## ముక్కంటి ఆలయ శేష వస్త్రంతో మంత్రి సత్యకుమార్‌కి ఘనసన్మానం

### – రాష్ట్ర సెక్రెటరీ, అసెంబ్లీ కన్వీనర్. కోలా ఆనంద్

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి, ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ ని రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ మంత్రిని విజయవాడ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఘనంగా శ్రీకాళహస్తీశ్వరా స్వామివారి శేష వస్త్రంతో, తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీమోర్చా సభ్యులు ఎస్వీ రమణ, జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షులు సజ్జా హరీష్, శ్రీకాళహస్తి టౌన్ యువమోర్చా అధ్యక్షులు తానికొండ్ల భరత్ కుమార్ నాయుడు, నాని తదితరులు పాల్గొన్నారు.





## సీఎంను కలిసిన పేరం వెంకట్ తేజ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మండలంలోని పెళ్ళకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరం మధు నాయుడు కుమారుడు ఎన్. ఆర్. ఐ టిడిపి నాయకులు పేరం వెంకట తేజ తిరుమలాలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం అయనను శాలువాతో సత్కరించి పూలబొకే అందించి హార్దిక శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి నియోజకవర్గ శాసన సభ్యులు నారా లోకేష్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా లోకేష్ బాబు మాట్లాడుతూ ఎన్.డి.ఏ కూటమి గెలుపుకి ఎన్.ఆర్. ఐ కీలక పాత్ర పోషించారని తెలియచేసారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు

### – బుద్ధ విగ్రహం అందజేసి సత్కరించిన కంకణాల రజనీకాంత్ నాయుడు

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం తిరుమలలో దర్శన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి బుద్ధ విగ్రహం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు శ్రీవారి ఆశీస్సులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు వారి పవన్ చౌదరి, జయ చంద్ర నాయుడు, చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు.



## మెగా డీఎస్సీపై ఎస్వీయూలో నిరుద్యోగుల సంబరాలు

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీపై మొదటి సంతకం పెట్టడంతో గురువారం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీలో నిరుద్యోగులు సంబరాలు చేసుకున్నారు. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్కే నాయుడు మాట్లాడుతూ నిరుద్యోగులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ మెగా డీఎస్సీ ద్వారా 16, 347 పోస్టులు విడుదల చేయడం నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపారన్నారు. పేదల ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్, రైతుల పాలిట శాపంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అవ్వ తాతలకు అండగా పెద్ద కొడుకు స్థానంలో పింఛన్లను 4 వేలకు పెంపు వంటి వాటిపై సంతకాలు చేయడంతో వాళ్ల ఆనందానికి అవధులు లేవని, మరోసారి నవ్యాంధ్ర సృష్టికర్తగా చంద్రబాబు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. వీటి ద్వారా రాష్ట్రంలో ప్రజలు ఎంతోమంది విద్యార్థులకు అండగా ఉంటు తమ కలలు



కన్నా భవిష్యత్తును అందించడానికి ముందడుగు వేశారని తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో నిరుద్యోగ యువత సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. పాకనాటి హరికృష్ణ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవం, అకుంఠిత దీక్షాపరుడు, నిరుద్యోగులకు అపర భగీరథుడు, పేద ప్రజల పక్షపాతి, ఆపద్బాంధవుడుగా రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిలిచారని కొనియా డారు. ఈ కార్యక్రమంలో పరిశోధకులు డా.రమేష్, డా.చిట్టిబాబు వెంకటేశ్వర్లు నాయుడు, విద్యార్థులు భీష్మ, శ్రీరామ్, సోమేశ్, బషీర్, రామంజి, రమేష్, రఘు, పెద్దయ్య, లక్ష్మన్న, రంగన్న, సురేష్, మల్లయ్య, ఆంజనేయులు రామకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా తరంగ్ నాబార్డ్ రైతు ఉత్పత్తుల మేళా ప్రారంభం

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : నాబార్డ్ ఆంధ్రప్రదేశ్ రీజినల్ శాఖ ఆధ్వర్యంలో నాబార్డ్ చిత్తూరు డీడీఎం సునీల్ పర్యవేక్షణలో మహతి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన తరంగ్ నాబార్డ్ రైతు ఉత్పత్తుల మేళా గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి నాబార్డ్ ఏపీ ఆర్వో జనరల్ మేనేజర్ డాక్టర్ కేవీఎస్. ప్రసాద్, డీజీఎం సీఆర్ అబువరాజన్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ఏఎస్ఎన్. ప్రసాద్, రాస్ ఈడీ వెంకటరత్నం నాయుడు, మెప్మా పీడా స్మృతి రాధమ్మ, డీఆర్డిఏ పీడీ స్మితి ప్రభావతి, ఆర్ఎఆర్ఎస్ఏడీఆర్ డాక్టర్ సి. రమణ, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకర్.డి. డీసీసీబీ సీఈవో మనోహర్ గౌడ్, పాల్గొని మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కేవీఎస్.ప్రసాద్ మాట్లాడుతూ రైతులు సంఘటితతను ప్రోత్సహించడంలో ఎఫ్పీవోఎస్ కీలక పాత్రను గురించి వివరించారు. నాబార్డ్ రైతాంగానికి చేస్తున్న సహకారం, ఈ ప్రదర్శన ద్వారా వారు పొందే లాభాలను గురించి తెలియజేశారు. వినియోగదారుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఎఫ్పీవోఎస్ తమ ఉత్పత్తులను మెరుగు పరచాలని సూచించారు. ఓఎన్డీసీ వంటి అన్లైన్ ప్లాట్ ఫారమ్లలో చేరి, ఎఫ్పీచోఎస్ తమ మార్కెట్ పరిధిని విస్తరించవచ్చిని పేర్కొన్నారు. నాబార్డ్ డీడీఎల సునీల్ మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో సుమారు 40 స్టాల్స్ ఉన్నాయని, సేంద్రీయ పండ్లు, బియ్యం, టెల్లం, కూరగాయలు, తేనె, ఊరగాయలు, పొడులు, జీడిపప్పు, జూట్ ఉత్పత్తులు, చింతపండు, కొబ్బరి ఉత్పత్తులు వంటి వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటు ఉన్నాయన్నారు. అంతేకాక రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి కళాత్మక చెక్క పనులు, కలంకారి



ఉత్పత్తులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ మేళాలో చిత్తూరు డీసీసీబీ మొబైల్ ఏటీఎం వ్యాన్ సులభంగా ఆర్థిక సేవలను అందుబాటులో ఉంచడం. జరిగిందని తెలిపారు. కెనరా బ్యాంక్, సప్తగిరి బ్యాంక్ ప్రతినిధులకి క్రెడిట్ లింకేజెస్ సులభతరంగా చేస్తున్నట్లు తెలిపారు. అదనంగా నింజీకార్డ్ అప్లికేషన్ సహాయంతో ఎఫ్పీవోఎస్, ఓఎఫ్పీవోస్ తమ ఉత్పత్తులను డిజిటల్ మార్కెట్లో ఓఎన్డీసీ పోర్టల్పై తమ ఉత్పత్తులను ప్రదర్శింప చేస్తున్నారని తెలిపారు. గురువారం, శుక్రవారం, శనివారం మూడు రోజుల పాటు జరిగే ఈ మేళాను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమలో ప్రొఫెసర్ డాక్టర్ సత్యగోపాల్, కెనరా బ్యాంక్ ఆర్ఎం నాగరాజు, తిరుపతి ఎల్డీఎం విశ్వనాథరెడ్డి, చిత్తూరు ఎల్డీఎం హరీష్, రోటరీ క్లబ్ ప్రతినిది హేమచంద్ర, కేవీకే కరకంబాడి ప్రిన్సిపాల్, సైంటిస్ట్ శ్రీనివాస్ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పాఠశాలలు పున:ప్రారంభం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో గురువారం నుండి ప్రారంభం కావడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు జగనన్న విద్యాకానుక స్థానంలో 'స్టూడెంట్ కిట్స్' ను అధికారులు అందించనున్నారు. నేటి నుంచే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, కిట్లు పంపిణీ చేయనున్నారు. యూనిఫారంతో పాటు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, విద్యా కానుకను పూర్తిస్థాయిలో అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. వాస్తవానికి నిన్నటి నుంచే పాఠశాలలు ప్రారంభం కావాల్సి ఉంది. కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకుని ఒకరోజు ఆలస్యంగా పాఠశాలలు నేడు పాఠశాల ప్రారంభం కావడంతో విద్యార్థులు ఆసక్తిగా పాఠశాలలకు చేరుకున్నారు, నూతన విద్యా సంవత్సరం గాను ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, విద్యా బోధనను ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులు పాఠశాలలకు ఆసక్తిగా వస్తున్నారని విద్యార్థులు కావలసిన మౌలిక సదుపాయాలన్నీ ఇప్పటికే పూర్తి చేసామని నేటి నుంచే విద్యార్థులకు విద్యాబోధనను ప్రారంభించి వారి భవిష్యత్తును బంగారం చేయడానికి పూర్తి కార్యాచరణ



చేపట్టామని ఈ సంవత్సరం ఇక పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారు రానున్న పదవ తరగతి పరీక్షలు నందు ఉత్తీర్ణత అయ్యేవిధంగా ఇప్పటినుంచే కార్యాచరణ చేపట్టామని తెలియజేశారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు సర్వాంగ సుందరంగా ముస్తాబై ఉన్నాయని విద్యార్థిని తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించవలసిందిగా వారు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.

# శ్రీవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వరస్వామి వారిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవ లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అంతకముందు ఆలయ మహాద్వారం చేరుకున్న సీఎం చంద్రబాబుకు ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఇస్థికాఫల్ స్వాగతం పలికారు. ముందుగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలోనికి ప్రవేశించారు. ధ్వజస్తంభంవద్ద నమస్కరించిన అనంతరం ఆలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి జేఈవో వీరబ్రహ్మం చంద్రబాబును శ్రీవారి శేషవస్త్రంతో సత్కరించారు. చంద్రబాబు కుటుంబ సభ్యులకు శ్రీవారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందించారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయంకు అభిముఖంగా ఉన్న అఖిలాండం వద్ద శ్రీవారికి కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లించారు. బేడి ఆంజనేయస్వామి వారిని దర్శించారు. తదనంతరం గాయత్రి నిలయం అతిధి గృహానికి తిరుగుప్రయాణమయ్యారు.





## తిరుచానూరులో సీఎంకు స్వాగతం పలికిన
# ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని గురువారం సీఎం చంద్రబాబు దర్శించుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడుకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఘన స్వాగతం పలికారు. సంప్రదాయ వస్త్ర ధారణతో చంద్రబాబు, లోకేష్, దేవాన్ష్ శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఆలయ మహాద్వారం వద్ద చంద్రబాబుకి అర్చకులు స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులతో కలిసి పద్మావతి అమ్మవారిని చంద్రబాబు దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అర్చకులు తీర్ధ ప్రసాదాలు అందించారు.



## తుడా కార్యాలయంకు ఎన్టీఆర్ పేరు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి తుడా కార్యాలయం డాక్టర్ వైయస్ఆర్ భవన్‌గా ఉన్న పేరుని తొలగిస్తూ డాక్టర్ ఎన్టీఆర్ అనే పేరుని అమర్చారు. తెలుగుదేశం నాయకులు మబ్బు దేవ నారాయణ రెడ్డి, ఆర్సి మునికృష్ణ, జెపి శ్రీనివాస్, ఊకా విజయ్ కుమార్, కృష్ణ యాదవ్, కందాటి సురేష్, మహేష్ , రజినీకాంత్ నాయుడు, జలపొతు చంద్రశేఖర్ రెడ్డి, రఘు వెంకట్ రాయల్‌ల ఆధ్వర్యంలో గురువారం తిరుపతి తుడా కార్యాలయం డాక్టర్ వైయస్ఆర్ పేరుని తొలగిస్తూ డాక్టర్ ఎన్టీఆర్ అనే పేరుని అమర్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మబ్బు దేవ నారాయణ రెడ్డి, ఆర్సి మునికృష్ణ, జెపి శ్రీనివాస్, ఊకా. విజయ్ కుమార్, కృష్ణ యాదవ్, కందాటి సురేష్ మహేష్ రజినీకాంత్ నాయుడు జలపొతు చంద్రశేఖర్ రెడ్డి, రఘు, వెంకట్ రాయల్ జలపోత రవి, జేబీ యూత్ వార్డు ఇన్చార్జిలు పాల్గొన్నారు.






# అంతర్రాష్ట్ర దోపిడీ దొంగలు అరెస్టు

**రూ. 25,00,000ల విలువైన,సుమారు 400 గ్రాముల బంగారు నగలు**

**2.25 కేజీల వెండి ఆభరణాలు... సోనీ కంపెనీ 41ఇంచ్‌ల టీవీ స్వాధీనం**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:**



తిరుపతి పట్టణం, తిరుపతి రూరల్, చంద్రగిరి, అలిపిరి, రేణిగుంట, నారాయణవనం, వెంకటగిరి, చిత్తూరు పోలీస్ స్టేషన్ల పరిధిలలో చేసిన 11 ఇంటి దొంగతనాల కేసులలోకరుడుగట్టిన అంతర్రాష్ట్ర దోపిడి చేసిన ఇద్దరు దొంగలను పోలీసులు పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు క్రైమ్ డీఎస్పీ రవికుమార్ కేసు వివరాలను వెల్లడించారు. గురువారం నాడు తిరుపతి క్రైమ్ పోలీస్ స్టేషన్ నందు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు తిరుపతి క్రైమ్ డిఎస్పి రవికుమార్ కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా క్రైమ్ డిఎస్పిఅరెస్ట్ అయిన ముద్దాయిల వివరాలను వెల్లడించారు. మగేష్ మణికంట, ఏ మణి ఏ మణిరత్న, వయస్సు: 43 సం.లు, మిడిలీ గూడళ్లురు గ్రామం, ఊటీ, నీలగిరి జిల్లా, తమిళనాడు, షేక్ అలీ మోహిద్దీన్, వయస్సు: 38 సం.లు, తండ్రి: గౌస్ మోహిద్దీన్ , బూడిద అప్పన్న గారి వీధి, తంగేలాముడి గ్రామం, ఏలూరు. వెస్ట్ గోదావరి జిల్లా . కేసు వివరాల్లో భాగంగా గురువారం సాయంత్రం 5.30గంటలకు అలిపిరి– చెర్లోపల్లి రోడ్డు లో వేదిక్ యూనివర్సిటీ సమీపములో సదరు ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగినది.తిరుపతి చుట్టుపక్కల జరుగుతున్న ఇంటి దొంగతనము లపై నిఘా ఉంచి, దొంగలను పట్టుకోవలసిందిగా తిరుపతి జిల్లా ఎస్పీ.హర్షవర్ధన్ రాజు ఆదేశాలపై, తిరుపతి జిల్లా క్రైమ్ అడిషనల్ ఎస్పీ విమలా కుమారి పర్యవేక్షణలో, తిరుపతి క్రైమ్ డి.ఎస్.పి రవి కుమార్ ఆధ్వర్యంలో తిరుపతి సిసిఎస్ ఇన్స్పెక్టర్ కళా వెంకటరమణ, రామ కృష్ణ, క్రైమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు రవి ప్రకాష్, గోపి కృష్ణ, బసవరాజు రమేష్, శ్రీనివాసులు, వినాయకం కానిస్టేబుళ్లు నాగరాజా శెట్టి, మోహన్, ప్రసాద్, లతో వేర్వేరు బృందాలుగా ఏర్పడి, గాలించి, సదరు దొంగల గురించి రాబడిన సమాచారము మేరకు పై ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి వారి నుండి దొంగిలించబడిన సొత్తును స్వాధీనం చేసుకోవడమైనదన్నారు. మగేష్ మణికంఠ ఏ మణి ఏ మణిరత్న తిరుపతి, నారాయణవనం, వెంకట గిరి, రేణిగుంటలలో దొంగతనములు చేసి సుమారు 50 కేసులలో ముద్దాయిగా ఉన్నాడని తెలిసిందన్నారు. ముద్దాయి పేరు షేక్ అలీ మోహిద్దీన్ సుమారు 40 కేసులలో ముద్దాయిగా ఉన్నాడు. ఇతనిపై నిడదవోలు పోలీస్ స్టేషన్‌లో డిసిసి సీట్స్ వున్నది. ఈ దొంగతనము కేసులలో విశేష ప్రతిభ చూపిన వారిని అభినందిస్తూ తిరుపతి జిల్లా ఎస్పికి సదరు సిబ్బందికి రివార్డుల నిమిత్తం ప్రతిపాదనలను పంపనున్నట్లు తిరుపతి క్రైమ్ అడిషనల్ ఎస్పీ విమలా కుమారి తెలిపి నారని క్రైమ్ డిఎస్పి రవి కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి క్రైమ్ డిఎస్పి రవికుమార్, సిఐలు కళ వెంకటరమణ, రామకృష్ణ, ఎస్సైలు, క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116